# జెలసీ ఈజ్ నథింగ్ బట్ లౌ!

## కె. విజయలక్ష్మి



"అదేవిటోయ్! మూడున్నర కూడా అవకుండానే బిచాణా ఎత్తేస్తున్నావ్, మీ యముడు లేడా?" కాంటీన్ నుంచి కాబోలు వస్తోంది లలిత, నేను టైప్‌మెషిన్ లాక్ చేస్తూండడం చూసి అడిగింది. "లేడు వెంకట్రాదికి వెళ్ళిపోయేడు" అన్నాను డ్రాయరులో ఉన్న వేనిటీబేగ్ అందుకుంటూ.

"మీ సెక్షన్ పనే హాయి లెద్దూ! ఎంచక్కా ఆఫీసర్ లేకపోతే మీరు కూడా వెళ్ళిపోవచ్చు. యిదే మేమయితే ఛీఫ్ క్లర్కు దగ్గరనుండి ఆఫీసర్ వరకు అందరి దగ్గరా పెర్మిషన్ తీసుకోవాలి" కోపంగా వాళ్ళ సీసీ వక్క చూస్తూ మెల్లిగా అంది. వాళ్ళ సి సి ఒక శాసనుడు. ప్రాణాలు పోతున్నాయి అన్నా గానీ పెర్మిషన్ యివ్వడు.

"పర్సే మా అదృష్టమే చెప్పాలి! కావాలి అనుకున్నప్పుడు సెలవూ దొరకదు పరికదా, ఏదైనా పనిబడి తొందరగా వెళ్ళాలి అనుకున్న రోజున ఏడు కొట్టినా సీట్లోంచే కదలడు మా బాస్. నే వెళ్తా మరి, టెన్-టు-ఫోర్ లోకలన్నా కేచ్ చెయ్యాలి" అన్నాను వెళ్ళడానికి లేస్తూ.

"ఏంటీ ఏవయినా ప్రోగ్రామా? మీ శ్రీవారు కూడా తొందరగా వస్తున్నారా" నా హడావుడేం గమనించకుండా తీరిగ్గా బాతాఖానీ పెట్టుకుంది లలిత.

"అవును, లలితా, డేవిడ్ వాళ్ళింటికి వెళ్ళాలి, మొన్న క్రిస్‌మస్ డే నాడు మేము వెళ్ళలేదని చాలా కోపంగా ఉంది వాళ్ళకి. నే వస్తా మరి, లోకల్ మిస్ అయ్యానంటే తొందరగా బయలుదేరీ ప్రయోజనం లేదు, బై."

"సీ యూ టుమారో" అంటూ లలిత తన సీట్లోకి వెళ్ళిపోయింది.

లోకల్ ఎక్కడ వెళ్ళిపోతుందోనని తొందరగా నడుస్తున్న నేను "విజయ్" అన్న పిలుపు వినపడ్డంతో టక్కున ఆగిపోయేను. "అబ్బా ఎన్నాళ్ళయింది ఆ పిలుపు విని. ఆ గొంతు విన్నప్పుడల్లా యద్దనపూడి సులోచనా రాణి నవలల్లోని రాజశేఖరం గొంతు బహుశా యిలాగే మృదు గంభీరంగా ఉంటుందేమో! అనిపించేది నాకు. రోడ్డు కవతల పక్కగా ఉన్న అలి వెంటనే కన్పించలేదు. ఎప్పటిలాగే తెల్లటి బట్టల్లో అంతకంటె తెల్లటి పలువరుస మధ్య సిగరెట్‌తో, క్రికెట్ బాట్ ఊపుకుంటూ దగ్గిరగా వచ్చేడు అలీమ్.

"అబ్బా ఎన్నాళ్ళయింది నిన్ను చూసి, ఎలా వున్నావ్, హౌ ఈజ్ మేరీడ్ లైఫ్? కొంచెం చిక్కేవు సుమా" ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్నాడు తను.

"ఇదేవిటి నా గుండెందుకు యిలా కొట్టుకుంటోంది? పెళ్ళయి ఏడాది కావస్తున్నా నాకింకా అలీమ్ మీద మోజు పోలేదా? లేక ఇన్నాళ్ళ తర్వాత అతన్ని చూసిన ఆనందమా యిది." నాలో నేనే తర్కించుకుంటూంటె, "ఆదేమిటి విజయ్! అలా బొమ్మలా నుంచుండి పోయావ్, కొంపతీసి నన్ను మర్చిపోయావా

యేమిటి?'' నేనేం మాట్లాడక పోవటంతో కొంచెం ఫీల్ అయినట్టున్నాడు తను. ''ఇప్పే అదేం కాదు, ఈ వూరెప్పుడొచ్చేవ్? నజీమా బాగుందా?'' నన్ను నేను నిలదొక్కుకుంటూ విలాగో నోరు విప్పేను.

''ఆ, అంతా కులాసాయే! రా కొంచెం కాఫీ తీసుకుందువుగానీ, చింత టైర్డ్‌గా ఉన్నావ్, ఆఫీసు నుంచేనా రావడం'' నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే విదురుగా ఉన్న హోటల్లోకి దారి తీసేడు.

''వెళ్ళటమా, మానటమా'' ఆలోచిస్తూనే యాంత్రికంగా అతనివెంట వెళ్ళేను. యిద్దరం ఎదురెదురుగా కూర్చున్నాము. నాలో విన్నో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి. ''ఆయన గనక మా యిద్దర్నీ యిలా చూస్తే ఏమనుకుంటారు? ఆ ఏమనుకుంటారు, అలా అనుకునే మనిషే అయితే, ఆ రోజు ఆయనగారి ఫ్రెండ్ కన్పించి టీకి పిలిస్తే వెళ్ళలేదని, ''నువ్వింత చదువుకొని జాబ్ చేస్తూ కూడా ఒక మగవాడితో హోటల్‌కి వెళ్ళాలంటే భయపడుతున్నావంటే చాలా షేమ్'' అంటూ తెక్కరిచ్చిన మనిషి ఏమనుకుంటాడు?'' అంతరాత్మ సమర్థిస్తూంది. కాని ఆయనకి తెలియని వ్యక్తి. ఒకప్పుడు నేనెంతో మనసుపడ్డ అలీమ్‌తో యిలా ఒంటరిగా...నాలో ఏదో అర్థంకాని గిల్టీనెస్.

''కాఫీ తీసుకో చల్లారి పోతూంది'' అన్న మాటలతో నా ఆలోచనలన్నీ చెదిరిపోయాయి. ''ఏంటీ విజయ్, ఎందుకీ మౌనం. మీ రెక్కడ వుంటున్నారు. నన్ను మీ యింటికి పిల్వాలని తనెంత మామూలుగా మాటాడేస్తున్నాడు? పెళ్ళి చేసుకొన్నాడో లేదో? అనుకుంటూనే పైకి మాత్రం ''ఈ వూరెప్పుడొచ్చేవో చెప్పనే లేదు'' అన్నాను. ''వచ్చి అప్పుడే వారం కావస్తోంది. ఇక్కడో మేచ్ వుంటేనూ. వచ్చిన దగ్గర నుంచీ నిన్నెప్పుడు చూస్తానా అని ఉంది కాని నీ అడ్రెస్ ఏమో తెలియదు. చాలా లక్కీగా కల్సుకున్నాం కదూ. నా కెంత ఆనందంగా ఉందో తెలుసా. నువ్వు మాత్రం చాలా బాధ పడుతున్నట్టున్నావు, నన్ను కల్సుకున్నందుకు.''

తన్ని చూసి నేను బాధపడుతున్నానా? తన్ని చూసిన ఆనందంలో నా మనసెలా గంతులు వేస్తోందో తనకెలా చెప్పాలి? ''మేము మలక్‌పేటలో ఉంటున్నాము. మా యింటికి రా'' ఆయన అలీమ్‌ని చూస్తే ఏమనుకుంటారో అనుకుంటూనే అతన్ని యింటికి ఆహ్వానించేను.

''సారి, ఈసారి మాత్రం కాదు. నెక్స్ట్ ట్రిప్ తప్పకుండా వస్తా, ఒక్కడినీ కాదు, సతీ సమేతంగా'' పాకెట్‌లో ఉన్న డైరీ తీస్తూ అన్నాడు. అడ్రెస్ చెప్పేను. ''ఏం, విజయ్, ఎందుకంత సీరియస్‌గా వున్నావు. మనం, చివరిసారిగా విడిపోతున్నప్పుడు నువ్వన్న మాటలు మరిచిపోయేవా? నన్ను స్నేహితుడిగా కాదు సరి కదా, ఒక పరిచయస్థుడిలాగ కూడా ట్రీట్ చెయ్యడం లేదు నువ్వు.'' మొదటిసారిగా తలెత్తి అతన్ని చూసేను.

ఆ కళ్ళల్లో బాధ స్పష్టంగా కన్పిస్తూంది. ఆ కళ్ళల్లో ప్రత్యేకతే అది. అతని భావాలన్నీ చక్కగా విప్పి చెప్తాయి అవి. ఆ కళ్ళకోసమే నేనంత పిచ్చిదాన్నయేను, ఆ రోజుల్లో.

''ఛ, అదేంకాదు అలీమ్! కొంచెం తలనొప్పిగా ఉంది, అందుకే పెర్మిషన్ తీసుకుని తొందరగా వెళ్ళిపోతున్నాను యింటికి.''

''అయ్యో! మరి చెప్పలేదేం, అనవసరంగా నా వల్ల లేటయిపోయింది నీకు. నే కూడా వెళ్తా మరి, ఒట్టి లేం సరుకోలేదు'' బేరర్‌కి మనీ యిచ్చి లేచాడు కుర్చీలోంచి.

''ఈసారి మా యింటికి రావాలి'' ఏదో ఒకటి అనాలి అన్నట్టుగా ఉంది నా గొంతు.

''తప్పకుండా, విష్‌యూ బోత్ గుడ్‌లక్ బైదెవే''

''బై, బై'' నేనూ లేచాను.

యిద్దరం హోటల్ బైటకి రాగానే అతను గబా గబా వెళ్ళిపోయేడు. నేను కూడా స్టేషన్ వైపు అడుగులు వేసేను.

లోకల్ అరగంట లేటు. ఉసూరుమని సిమెంటు బల్లపై కూలబడ్డాను. యిప్పుడు నిజంగానే తలనొప్పి మొదలయింది. మనసు మాత్రం గతంలోకి పరుగులు తీసింది –

అలీమ్‌తో నా పరిచయం చాలా తమాషాగా జరిగింది. నేను బి. ఎస్ సి. చదువుతున్న రోజులవి. ఆ రోజు క్లాసస్సేవీ లేకపోవడంతో ''షర్మిలాదూన్'' ఇంగ్లీషు పిక్చర్‌కి వెళ్ళాం నేనూ మంజూల. లేడీస్ అట్టేమంది లేరు. అందుకని ఆ పక్కన ఉన్న మెట్లపై కూర్చుని కాలేజీ విషయాలు మాట్లాడుకుంటున్నాము. ''మీరేమీ అనుకోకపోతే మేడమ్, రెండు టికెట్లు తీసిపెడతారా'' వాళ్ళిద్దరు, ఎట్నుంచి వచ్చారో కూడా చూడ లేదు మేము వాళ్ళిద్దర్లో కొంచెం పొట్టిగా చామనఛాయగా తెల్లని బట్టల్లో ఉన్నతను పది రూపాయలనోటు యివ్వబోతూ అడిగేడు. ''మా వాళ్ళొస్తున్నారండి'' వాళ్ళకి టిక్కెట్లు తీసివ్వడం యిష్టంలేని మంజు అంది. ''వాళ్ళ బాయ్ ఫ్రెండ్స్ వస్తున్నారేమో'' పొడుగ్గా వున్న అతను అనేసరికి, మా మంజుకి చాలా కోపం వచ్చింది. ''అవును మేం యిద్దరమే వచ్చాం, ఎవ్వరూ రావడం లేదు, సరేనా? అయినాగానీ మీకు టిక్కెట్లు తీసివ్వం. ఇప్పుడిలాగే దేవరిస్తారు, పోలీ కసా అని



తీసిస్తే పక్కన కూర్చుని ఒకటే అల్లరి చేసారు'' ఖచ్చితంగా చెప్పేసింది మంజు "ప్లీజ్ మేడమ్, మీరు కోపం తెచ్చుకోవద్దు. మేము మీలాంటివాళ్ళం కాదు. మా ఫ్రెండ్‌కి ప్రామిస్ చేసేను ఈ పిక్చర్ చూపిస్తానని. వాడివాళే వూరికి వెళ్ళిపోతున్నాడు.'' మళ్ళీ పొట్టిగా వున్నతనే మాట్లాడేడు. "ఏమిట్రా అలీమ్, వెధవ సినిమా టికెట కోసం యింత బతిమిలాడించుకుంటున్న వాళ్ళతో మాటలేంటి? యిప్పుడు కాకపోతే యింకోసారి' పొడుగ్గా ఉన్నతను అలీమ్ అన్నతర్వాత లాక్కెళ్ళిపోతూంటే నాలో ఎక్కడలేని ధైర్యం వచ్చింది

"మనీ యిటివ్వండి, టికెటు తీస్తాము'' అన్నాను, అతని చేతిలో పది రూపాయల నోటు అందుకుంటూ మంజూ కోపంగా క్యూ దగ్గరికి వెళిపోయింది. "మీ ఫ్రెండ్‌కి కోపం వచ్చినట్లుంది మానుంచి అనవసరంగా మీరు...'' ఏమనాలో తెలియనట్లు మధ్యలోనే ఆపేసేడు అలీమ్ అన్నతను "ఫర్వాలేదండి. దాని కోపం ఎంత సేపుంటుంది'' నేనూ క్యూపక్కగా వెళ్ళేను. లేడీస్

## జెలసీ ఈజ్ నథింగ్ బట్ లా!

తక్కువమంది ఉండడంతో టిక్కెట్లు తేలిగ్గానే దొరికాయి టికెట్లు, చిల్లర అతని చేతికిచ్చేసాను "థాంక్సండీ మెని మెని థాంక్స్'' మృదు గంభీరంగా ఉంది అతని కంఠం మొట్ట మొదటిసారిగా అతని కళ్ళు చూసిననేను, చూపు మరల్చుకోలేక పోయాను అంత ఆకర్షణీయంగా ఉన్నాయవి. బలవంతంగా ఆ చూపులు విడదీసుకుంటూ, "మెన్షెన్ నాట్'' అని మంజూతో వచ్చి థియేటర్‌లో కూర్చున్నాను

"చూడిప్పుడు, వాళ్ళు మన పక్కన కూర్చుని నానా గొడవ చెయ్యకపోతే'' మంజు యింకా కోపంగానే ఉంది, నేను వాళ్ళకు టిక్కెట్లు తీసిచ్చినందుకు. యింతలో ఒక జంట వచ్చి మా పక్కన కూచోడం జరిగింది. "మీ నెంబర్లు సరిగ్గా ఉన్నాయా, యిక్కడిద్దరబ్బాయిలు రావాలి'' అన్నాను. "లేదమ్మా వాళ్ళే ఎక్స్‌చేంజ్‌కి అడిగేరు అమ్మాయిలున్నారు అనీ, సరే ఎక్కడ కూచుంటే ఏమనీ. అయినా అమ్మాయిల పక్కన కూచోడానికి ఎగబడే ఈ రోజుల్లో యిలాంటి అబ్బాయిలున్నారంటె ఆశ్చర్యంగా ఉంది, మంచి కుర్రాళ్ళలా ఉన్నారు'' అందావిడ. "యిప్పుడేమంటావు'' అన్నాను మంజుతో. "నే నిచ్చిన డోసుకి భయపడిపోయి ఉంటారులే, న్యూస్‌రీల్ మొదలవుతూంది చూడు''

న్యూస్‌రీల్ మొదలయినా వాళ్ళింకా లోపలికి వచ్చినట్లు లేదు. వెనక్కి తిరిగి చూస్తే మంజు ఏమైనా అనుకుంటుందేమోనని భయం. "మంజూ. అతన్ని వాళ్ళ ఫ్రెండ్ అలీమ్ అని పిల్చేడు కదా, అంటే ముస్లిమ్ అన్నమాట. తెలుగు ఎంత చక్కగా మాట్లాడుతున్నాడు మనిషి చాలా బాగున్నాడు అచ్చం మయూర్ మధ్వాని లాగ'' మెల్లగా అన్నాను. "ఆంధ్రలో సెటిల్ అయిపోయుంటారు, చాలా కాలంగా అయినా వాళ్ళ గొడవ నీకెందుకు గాని పిక్చర్ చూడు''అని మరోసారి మంజు హెచ్చరించడంతో నేను పిక్చర్ చూడ్డంలో లీనమయేను.

అప్పుడప్పుడు గుర్తు వస్తున్న అలీమ్


పాఠశాలల్లో కళాశాలల్లో సీటు దొరకలేదని చదువు మానము కదా! మీ పిల్లల కాలము వృథా చేయకుండా కావలసిన తరగతులు ఎస్ ఎస్ సి. కాని, 7వ తరగతి కాని. ఇంటర్మీడియట్ కాని కాలేజీలో చదువుతూ, ప్రత్యేక శిక్షణకొరకైననూ లేక ప్రైవేటుగా పరీక్షకు కూర్చొనుటకైననూ కావలసిన శిక్షణకు, క్రమశిక్షణాయుక్తమగు శిక్షణకొరకు, "నిస్వార్థ సేవయే పరమార్థము''గా పేరు పొందిన

# ఎస్.ఎస్.ఆర్. బాలికల విద్యాకేంద్రములో

ప్రవేశములు జరుగుచున్నవి

## 'STITCH IN TIME SAVES NINE'

## "Idle person's brain is a Devil's work shop"

అన్న వేదవాక్కులు మరచిపోకండి. గడచిపోయిన కాలం తిరిగి రాదు — విచారించి లాభం లేదు. రానున్న మంచి సమయం దుర్వినియోగం కాకుండ త్వరపడుట సమంజసము. మీ భవిష్యత్తు సరిదిద్దుకొనుటకు కావలసిన సరియైన సలహాలకు డైరెక్టరుతో సంప్రదించండి.

ఫోను పి.పి. 56526 : : బ్యాంకు వీధి : : హైదరాబాదు - 1.

గుర్తుంచుకోండి!

### ఎస్. ఎస్. ఆర్. ట్యుటోరియల్ కాలేజ్

మా అనుబంధ విద్యా సంస్థ.

మాకు వేరే బ్రాంచీలు లేవు.

నాకు మళ్ళీ నెళ్ళాళ్ళ తర్వాత బస్ స్టాండ్‌లో కన్పించేడు. నన్ను చూడగానే అతని కళ్ళు మెరిసేయి. నాకు చాలా ఆనందం కల్గింది అతన్ని చూసేసరికి. "బాగున్నారా, మీ ఫ్రెండ్ కోపం పోయిందా" తనే ముందు మాట్లాడేడు. మీరు క్రికెట్ ఆడతారా? చేతిలో వున్న బేట్‌ని చూసి అడిగేను. "అవునండీ నాకీ క్రికెట్ అంటె చాలా పిచ్చి" అంటూ అత నొక కంపెనీ మేనేజరనీ, వాళ్ళ నాన్నగారు రిటైర్ అయిపోయారనీ, తనకొక చెల్లి ఉందని, పేరు నజీమా అని చెప్పేడు.

"నేనివన్నీ మిమ్మల్ని అడగలేదే"

"అవుననుకోండి, కానీ మీ ఆడవాళ్లు ఎదుటివాళ్ళ వివరాలు పూర్తిగా తెలిస్తేగాని తమ గురించి చెప్పడానికి యిష్టపడరు. యిప్పుడు మీ పేరు తెలుసుకోవచ్చా"

"ఆడవాళ్ళ గురించి చాలానే తెలుసే మీకు నా పేరు" అంటూ అతని చేతిలో వున్న 'విజయ్' సిగరెట్ పేకెట్ వైపు చూపించేను

"ఓ విజయ్, చాలా బాగుంది. అంటె ఎప్పుడూ మీదే విజయమన్నమాట."

అలా రెండోసారి కలుసుకున్న మేము తరుచు కల్సుకునే వాళం, పార్కులలోను సినిమాహాళ్ళలోను. ఎంత చనువుగా ఉన్నా అతను మాత్రం ఎప్పుడూ హద్దు మీరేవాడు కాదు చాలా డీసెంట్‌గా బిహేవ్ చేసేవాడు. మంజుకి మాత్రం తెలుసు, నేను అలీమ్‌ని కల్సుకుంటున్నట్టు. "ఏమంటున్నాడు మీ మయూర్" అంటూ వెక్కిరించేది.

ఆ రోజు అన్నయ్యే గనుక నన్నలా మంద లించకపోతే బహుశా మా స్నేహం వివాహం వరకూ వెళ్ళేదేమో. అదేనేమో విధి అంటే!

అన్నయ్య ప్రతి మాటా యిప్పటికీ గుర్తుంది నాకు. "విజ్జీ నువ్వెవరో ముస్లిమ్ అబ్బాయితో కలిసి తిరుగుతున్నావని తెల్సింది. అది నిజమా అబద్ధమా అని అడగడం లేదు నేను. నీకు నచ్చినా నచ్చకపోయినా కొన్ని విషయాలు చెప్పదల్చుకున్నాను. మనంచూస్తే బ్రాహ్మలం. వాళ్ళు చూస్తే ముస్లిమ్స్. ఇప్పుడీ వయసు వేడిలో అన్నీ సర్దుకుపోగలమే అన్పించినా, తర్వాత, తర్వాత మొదలవుతాయి సమస్యలన్నీ. ముల్లంగి ఉడుకుతుంటేనే ఆ వాసన భరించలేని నువ్వు, వెల్లుల్లి అంటే అరమైలు పరుగెత్తే నువ్వు రేపొద్దున అతని కోసమని, మీట్ తినగలవా? పోనీ అతనే మానేస్తాడు. అంటే పిన్నాళ్ళు? రేపొద్దున మీకు పుట్టబోయే పిల్లలు ఏ దేముళ్ళని కొలుస్తారు. అంతేకాదు నీమీద నమ్మకముంచి నువ్వెక్కడికంటే అక్కడికి పంపే అమ్మా నాన్నల గురించి ఆలోచించావా? నువ్వా ముస్లిమ్‌ని వివాహమాడితే పద్మ, పార్వతుల కింక పెళ్ళిళ్ళవుతాయా? అతని తల్లి దండ్రులు మాత్రం ఈ వివాహం ఆమోదిస్తారా? అందర్ని కాదని ధైర్యంగా అతన్నే వివాహమాడి ఈ సమాజంలో నిలబడగలను అనుకున్నప్పుడు తప్పకుండా అతనితో స్నేహాన్ని పెంచుకో. అలా కానప్పుడు మన ఆచార సాంప్రదాయాల్ని దృష్టిలో పెట్టుకుని అతన్ని మరిచిపోవడానికి ప్రయత్నించు."

ఏటూ నిర్ణయించుకోలేని నేను, అన్నయ్య చెప్పినవన్నీ అలీమ్‌కి చెప్పేను అంతకు ముందెప్పుడూ వివాహ విషయమై చర్చించు కోని మేమిద్దరం ఏం చేయాలి? అన్న ఆలోచనలో పడిపోయాం.

"ఎడ్జస్ట్ అవడం పెద్ద కష్టమే మీ కాదనుకో! నీకోసం నేనేం త్యాగం చెయ్యవలసి వచ్చినా సిద్ధమే! కాని మన పేరెంట్స్‌నే ఎలా ఒప్పించాలి" అని సాలోచనగా అంటున్న అలీమ్ మాటలు విని నేనొక నిర్ణయానికి వచ్చేసేను. "ఎంత బాధాకరమైనా మనం ఒకరి నొకరం మరచి పోవడమే మంచిదని తోస్తోంది నాకు. యివన్నీ మనం ముందే ఆలోచించుకుని ఉంటే బాగుండేది అన్ని ఆశలు మన మీదే పెట్టుకున్న మన పేరెంట్స్‌ని మనం నిరాశ పరచకూడదు.

## చిన్న చిట్కా!

ఇది కవిత్వంకాదు – చిన్నచిట్కా!
నువ్వు ఎవరికైనా ఒక అనుబంధం రుణపడినప్పుడు
ఆ రుణం నువ్వు తీర్చుకోలేకపోయినప్పుడు – ఒకపనిచెయ్యి!
ఆ వ్యక్తిని వెంటనే మరిచిపో!
మరిచిపోయేందుకు ఒక మార్గముంది
అతన్ని నీకు దూరంగా వుంచు
దూరంగా ఉంచేందుకు ఒక తోవ వుంది.
అతన్ని అసహ్యించుకో.
అసహ్యించుకునేందుకు ఒక సులువు వుంది.
అపవాదులు సృష్టించు.
చేసిన సేవలకూ, పడిన శ్రమలకూ
అపార్థాలు, స్వార్థాలు అంటగట్టు!
అన్నిటికీ ఏదో వంకపెట్టు – తప్పుపట్టు తిట్టు!
అతను చెప్పేది చచ్చినా వినకు – కానీ
అతనిగూర్చి చెప్పేదు మాటలు వీలైనన్ని విను.
అవి పదిమందిలో నువ్వుకూడా ప్రచారం చెయ్యి.
అప్పుడు అందరూ అతన్ని తిడుతుంటే – నువ్వూ తిట్టడం తప్పులేదు.
నువ్వు తిడుతున్న మనిషిని అసహ్యించుకోవటం కష్టంకాదు
నువ్వు అసహ్యించుకుంటున్న మనిషిని దూరంగా ఉంచటం నేరంకాదు,
నీకు దూరమైన మనిషిని ఇక మరిచిపోవటంలో శ్రమలేదు.
రుణం మాఫీ అయిపోయింది!
శ్రీ కృష్ణభగవానుడు కూడా ఏం సెలవిచ్చాడంటే –
రుణానుబంధాలు తీర్చుకోమనలేదు – తెంచుకోమన్నాడు!
గతం అనేది మొన్న నూరిన కొబ్బరిపచ్చడి లాంటిది.
నేటికి రుచి, పచి ఉండదు.
తాజాగా "రాజా"లాగ బ్రతకాలంటే
గతాన్ని స్వగతంగా కూడా తలచుకోకు!

– గణేశ్ పాత్రో



వనితలకు మనవి
కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించవీలు —సం.

డా|| పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, వరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు. ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావ్స్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిలు వస్త్రముల షోరూమ్
U.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ........ విజయవాడ-2.

# జెలసీ ఈజ్ నథింగ్ బట్ లా!

మంచి స్నేహితులుగా విడిపోదాం'' అంటూనే యింకా తన కెదురుగ్గా కూర్చుంటే ఏక్కడ మనసు మారుతుందోనని వెంటనే యింటి కెళ్ళిపోయాను.

ఆ తర్వాత కొన్నాళ్ళకి ఈయనగారితో వివాహం కావడం, ఈ వూరు వచ్చేయడం జరిగింది. మళీ యిన్నాళకి ఈ రోజా కన్పించేడు. నేనీ వూళ్ళో ఉన్నట్టు బహుశా మంజా చెప్పి ఉంటుంది.

అతనెంత మామూలుగా వున్నాడు, తనెందుకలా ఉండలేపోతోంది సతీసమేతంగా వస్తాడుట యింటికి. పెళ్ళామెలా ఉంటుందో! మనిషి లావెక్కి కొంచెం కలరొచ్చింది. తనంత ఆడ్‌గా బిహేవ్ చేసినందుకు ఏమను కున్నాడో. యిలా విడతెరిపి లేని ఆలోచన లతో యిల్లు చేరుకున్నాను.

ఆయన వచ్చేసినట్టున్నారు, తలుపులు తీసే వున్నాయి. 'రూతే రూతే పియా మనావు కైసే' యించుమించు నా వయసు లోనే వున్న ఒక అమ్మాయి పాడుతుంటే తన్మయంగా వింటున్నారాయన. నా చెప్పుల శబ్దాని కనుకుంటాను యిద్దరూ ఒకేసారి నన్ను చూసేరు.

''ఏమైంది విజ్జూ, మళ్ళీ లోకల్ లేటా? వింత సేపయిందో నీ కోసం వెయిట్ చేస్తూ'' అంటూ ఆవిడ పక్క తిరిగి ''వినతా, మీట్ మై వైఫ్ విజయ.'' ''విజ్జూ! ఈవిడ వినత అనీ, నేనీ వూరు వచ్చిన కొత్తలో వీళ్ళింట్లోనే అద్దెకుండేవాడ్ని'' అని మా యిద్దర్నీ ఒకరి కొకర్ని పరిచయం చేసేరు.

అంత కొత్తమ్మాయితో ఏం మాట్లాడాలో తెలీని నేను, ''మీరు చాలా బాగా పాడతా రండి'' అన్నాను. వినత జుట్టు చాలా పెద్దది వల్లగా నొక్కు నొక్కులుగా చాలా బాగుంది.

''పెద్ద జుట్టున్న వాళ్ళన్నా, పాటలు పాడే వాళ్ళన్నా నాకు చాలా యిష్టం'' ఒకసారెప్పుడో ఆయన అన్న మాటలు జ్ఞాపకం వచ్చేయి.

''ఆ, ఏం పాటలులెండి, సంగీత జ్ఞానం బొత్తిగా లేదు నాకు, ఏదో సినిమా పాటలు తప్పితే. నే వెళ్తా మరి. మీ కోసమే యింత వరకు ఉన్నాను. వస్తా శర్మా మరి, చాలా లేటయిపోయింది'' అని లేచింది ఆవిడ వెళ్ళ డానికి. ''విజ్జూ, వినతని ఆటో ఎక్కించి వస్తాను. ఫ్లాస్కులో కాఫీ వుంది తీసుకో'' అని ఆయన కూడా వెళ్ళడంతో మంచం మీద వాలిపోయాను.

'శర్మా' అని ఏకవచనం ఉపయోగిస్తోంది అంటే ఎలాంటి స్నేహితులో!? వినతకి పెద్ద జుట్టు వుంది, పాటలు పాడుతుంది. అంటే ఆయనకి వినత అంటే యిష్టమా? తలనొప్పి యింకా ఎక్కువయిపోతూంది.

## ఇంగ్లీషు మాట్లాడే కంప్యూటరు

ఇంగ్లీషు మాట్లాడటానికి సంకోచించే జపాను వారి కోసం కేషియో కంప్యూటరు కంపెనీ వారు ఒక చిన్న పాకెట్ కంప్యూటరును తయారు చేశారు. మాట్లాడదల్చుకున్నదేదో, బటన్ నొక్కితేచాలు; ఈ కంప్యూటరు ఇంగ్లీషులోకి అనువదించి మాట్లాడ గలదు. ఈ ఫొనెటిక్ కంప్యూటరు పేరు ''కేషియో విట్ 100'' ఈ కంప్యూటరు 264 వాక్యాలను, 2508 మాటలను గుర్తించుకోగలదు. ఇంగ్లీషు ఉచ్చారణ సరిగా లేని వారికి యిది ఒక వర ప్రసాదం. ఇంతేగాక ప్రపంచంలోని 24 పెద్ద పట్టణాల లోని సమయాన్ని కూడా తెలుపగలదు. దీనితోబాటు అలారంగా కూడా పని చేస్తుంది. కోరిన సమయానికి స్త్రీ స్వరంతో, ''లేవటానికి టైమయింది'' అని పలుకుతుంది. దీని ఖరీదు మూడు వేల రూపాయలకు మించదు.

శ్రీ లక్ష్మి B.A./B.Com., 'ఎంట్రన్స్' సెంటర్
(1981 జూన్ బ్యాచ్‌లో 99% ఉత్తీర్ణత)
ఏ విద్యార్హతా లేకుండా ఆంధ్రా యూనివర్సిటీ B.A./B.Com. 'ఎంట్రన్స్' ఒక్క సం.లో తెలుగు ఇంగ్లీషు మీడియంలో చదువ వచ్చును. అత్యున్నత పోస్టల్/ నోరల్ శిక్షణ. తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు, తక్కువ ఫీజు.
వివరములకు ప్రాస్పెక్టసు రూ. 3/- M.O.
Director, SREE LAXMI TUTORIALS,
Velpulavari St, Wahab Chowk. TENALI-522201. (A P)

"ఏంటి యింకా బట్టలు కూడా మార్చుకోకుండా పడుకున్నావ్, హెల్త్ బాలేదా" నేనింకా మంచం మీద పడుకుని ఉండడంతో ఆయన వస్తూనే అడిగేరు చాలా హుషారుగా ఉన్నట్టు కనిపించారు. వాళ్ళ వినతను కల్సుకున్నందుకేమో? యిదేమిటీ, ఎందుకీ అసూయ తనలో? తనుమాత్రం అలీఖ్‌ని కల్సుకుని సంతోషించలేదూ? "విజ్జూ? కోపం వచ్చిందా" నా పక్కనే కూర్చుంటూ అడిగేరు. "కోపం ఎందుకూ"

"మరెందుకూ అంత సీరియస్‌గా ఉన్నావ్? ఆ అమ్మాయి వివరాలేం అడగడం లేదేం"

"ఏముందీ అడగడానికి? మీరే చెప్పారుగా, వాళ్ళింట్లో అద్దెకుండేవారని" ముభావంగా అన్నాను.

"నీకే యింట్రస్టు లేనప్పుడు నా సంగతి చెప్పడం" అంటూ మంచం మీంచి దిగబోయేరు.

"ఆవిడ పాటలు పాడుతుంది, పెద్ద జుట్టువుంది' అనకుండా ఉండలేకపోయేను. "అమ్మయ్య అంటే అమ్మాయిగారిలో అప్పుడే అసూయ మొదలయిందన్నమాట అంటే నా మీద యింకా ప్రేమ ఉన్నట్లే ఎప్పుడయితే అసూయ కలిగిందో, అప్పుడు ప్రేమ యింకా ఎక్కువవుతున్నట్లు" పెద్దగా తిరిగి మంచం మీద కూర్చుని నన్ను కూడా లేపి కూర్చోపెట్టేరు.

"అంటే అసూయ ఉంటేనే ప్రేమ ఉన్నట్టా" ఆయన భుజం మీద తల ఆనిస్తూ అడిగేను

'డెఫినెట్లీ, ఒక వ్యక్తి మీద ప్రేమ ఎక్కువయినప్పుడు, ఆ వ్యక్తి తనకుకాకుండా ఎక్కడ పోతాడోనని భయం ఉన్నప్పుడు ఈ అసూయ కలుగుతుంది. అదేమీ అసహజం కాదు అయితే లేనిపోని అనుమానాలతో జీవితాన్ని పాడు చేసుకుంటారు కొందరు. వినత గురించి నీకెప్పుడో చెప్పాలనుకున్నాను కాని ఆ అవకాశం రాలేదు నిజమే. ఆమె పెద్ద జుట్టునీ, ఆమె పాటల్ని చాలా లైక్ చేసే వాడిని నేను. వినత కూడా చాలా సరదాగా మాట్లాడేది. ఏ టిఫిన్ చేసినా రుచి చూపించేది. ఎలాగైనా ఆమెనే మేరేజ్ చేసుకోవాలనుకున్నాను. వినత కూడా అంతే! పెళ్ళంటూ చేసుకుంటే నన్నే చేసుకుంటానని లేకపోతే అలాగే ఉండిపోతానని పట్టుపట్టింది. కూతురుకి నచ్చచెప్పుకోలేని ఆమె తల్లిదండ్రులు నన్ను బెదిరించేరు. ఇల్లు వెంటనే ఖాళీ చేయమని, లేకపోతే ఆత్మహత్య చేసుకుంటామంటూ. తల్లి అయితే ఒకటే ఏడుపు. వాళకు ఒక్కతే పిల్లనీ వాళ్ళ ముద్దు ముచ్చట్లు నాశనం చెయ్యొద్దని నాన్ బ్రాహ్మిన్స్ అయిన వాళ్ళే అంత పట్టుబడితే యింక మనవాళ్ళ సంగతి చెప్పాలా? వినతకీ చెప్పకుండా యిల్లు వెకేట్ చేసేసాను. ఆ తర్వాత కొన్నాళ్ళకి తెలిసింది. వినత వాళ్ళ బావనే వివాహమాడినట్టు. కొన్నాళ్ళు వినత జ్ఞాపకాలు బాధించినా, నిన్ను చేసుకున్నాక, పూర్తిగా నా మనసులోంచి తొలగిపోయాయి ఆమె జ్ఞాపకాలు. ఇన్నాళ్ళకు మళ్ళీ యివాళ కన్పించింది ఒక జాబట్, వాళ్ళ బావ లక్నోలో పనిచేస్తాడట ఇదీ సంగతి. మరి కోపం పోయినట్టేగా" నా కళ్ళలోకి చూస్తూ అడిగేరు

"ఎంత ధైర్యంగా అన్ని సంగతులూ నాతో చెప్పేరు? మరి నే నెందుకిలా ఊరికే సతమతమవుతున్నట్టు? అలీఖ్‌తో ఎందుకు మామూలుగా మాట్లాడలేక పోయేను. నేను కూడా ఆయనకి అంతా చెప్పెయ్యాలి, అప్పుడే మనసు తేలికవుతుంది" అనుకుంటూ "ఏవండీ నేను కూడా మీకో విషయం చెప్పాలి, మీరేమీ అనుకోకూడదు" అంటూ అలీఖ్‌తో నా పరిచయం, మా స్నేహం, నా అన్నయ్య హితబోధ అంతా చెప్పేను.

"పిచ్చి విజ్జూ! ఎంత పని చేసేవ్? అతన్ని మనింటికి పిలవలేకపోయావా? నేనంత సంకుచితుడిగా కన్పించేనా నీకు? 25, 30 ఏళ్ళదాకా పెళ్ళిళ్ళవని ఈ రోజుల్లో చదువుల రీత్యా, ఉద్యోగాల రీత్యా మరెన్నో సందర్భాలలో ఎందరినో కలుస్తాం. అందులో కొందరంటే చాలా యిష్టపడతాం. ఆ యిష్టం ఒక్కొక్కప్పుడు ఎంత దూరం పోతుందంటే వాళ్ళని మన జీవిత భాగస్వాములుగా చేసుకోవాలనుకుంటాము. కాని యిది ఏవరికో తప్పితే అందరికి సాధ్యం కాదు, అనేక కారణాల చేత. ఎందుకంటే ప్రేమించినంత సులభంకాదు పెళ్ళి చేసుకోవడం. అంతమాత్రం చేత వాళ్ళని పూర్తిగా మరిచిపోవాలని లేదు, మరిచిపోలేము కూడా! నువ్వీరోజున నీ పాత స్నేహితుడ్ని కల్సుకుని ఎంత ఆనందం పొందేవో నేను కూడా వినతని కల్సుకుని అంతే ఆనందాన్ని పొందేను యింత మాత్రానికే మనమేదో తప్పు చేసినట్లుగా గిల్టీగా ఫీలవడం ఎందుకు? అనవసరమైన ఆలోచనలతో మనసు పాడుచేసుకోక, లే లేచి మొహం కడుక్కుని కాఫీ తాగు. నువ్విలాగే మౌనంగా ఉంటే, నువ్వెక్కడ మీ అలీఖ్ గురించి ఆలోచిస్తున్నావోనని నాక్కూడా అసూయ కలగ్గలదు మరి" నవ్వుతూ నన్ను మంచం మీంచి దింపేశారాయన.

